ప్రజాశక్తి
ఆదివారం 07 మే 2023
5
కర్నూలు

గాలి కాలుష్య నివారణకు చర్యలు

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గాలిలో కాలుష్యా నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి సజన. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మినీ కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కేంద్ర కాలుష్యం నియంత్రణ మండలి వారి నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లాలో గాలిలోని కాలుష్య నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర కాలుష్య నివారణ మండలి నుండి కర్నూలు పట్టణంలో కాలుష్య నివారణ కొరకు ఇప్పటికే రూ 2.17 కోట్లు కర్నూలు నగరపాలక సంస్థకు పంపి ఉన్నారని మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ కలెక్టర్‌కు తెలిపారు. నగరంలో గాలిలో కాలుష్యం తగ్గించుటకు కర్నూలు నగర పాలక సంస్థ ప్రతిపాదించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయుటకు అవసరమైన మురుగు కాలువలు శుభ్రం చేయు యంత్రాలు, పట్టణంలోని బళ్లారి చౌరస్తా, ఎస్‌టిబిసి కాలేజ్ ప్రాంతాల్లో రోడ్లకు ఇరుపక్కలా పేవ్‌మెంట్ రోడ్లు వేయుటకు, రోడ్లకు ఇరు ప్రక్కల ఉన్న చెట్లకు నీటి సరఫరా కొరకు వాటర్ ట్యాంకర్లకు, సాలిడ్ వేస్ట్ షిఫ్ట్ చేయడానికి రెండు ట్రాక్టర్లు తదితర సామాగ్రి అవసరం ఉంటుందని, వీటి కొనుగోలుకు అనుమతులు ఇవ్వవలసిందిగా మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అనలిస్ట్ గణేష్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ అంబులెన్స్‌ను ప్రారంభించిన కలెక్టర్

రూ.12 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన రెండు ఎలక్ట్రికల్ అంబులెన్స్‌లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అవసరమైన రెండు ఎలక్ట్రికల్ అంబులెన్స్ ప్రారంభించామన్నారు. జిల్లాలో తొలిసారిగా ఎలక్ట్రికల్ అంబులెన్స్‌ను వినియోగిస్తున్నామని అన్నారు. ఈ అంబులెన్స్ అధునాతన వసతులతో కూడినవి ఆసుపత్రిలోని అత్యవసర పేషెంట్లకు క్యాజువాలిటీ నుండి స్కానింగ్ కొరకు, ఇసిజిలు. వైద్య పరీక్షల కొరకు ఒక చోట నుండి వేరొకచోటికి తీసుకుని వెళ్లడానికి చాలా అనువుగా ఉంటాయన్నారు. ఈ అంబులెన్సులు ఈరోజు నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎలక్ట్రికల్ అంబులెన్స్ సేవలందిస్తాయని అన్నారు. అంబులెన్సులో స్ట్రెక్చర్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. సిపిఒ అప్పలకొండ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేంద్ర నాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామగిడ్డయ్య పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

బాలికలదే పైచేయి...

- -టెన్త్ ఉత్తీర్ణత శాతం 60.58శాతం - 25 స్థానంలో నిలిచిన జిల్లా
- -17 పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత
- -టాపర్లుగా నిలిచిన నారాయణ, కేశవరెడ్డి, శ్రీచైతన్య, రవీంద్ర విద్యార్థులు
- -రెసిడెన్షియల్ పాఠశాలలో 96.20 శాతం నమోదు
- -గణితంలో వెనుకబడిన విద్యార్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టెన్త్ పరీక్ష ఫలితాల్లో బాలుర కంటే బాలికలు ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఫలితాల ఉత్తీర్ణత శాతం రెండు శాతం పెరిగింది. జిల్లాలో మొత్తం ఉత్తీర్ణత శాతం 60.58 శాతంగా నమోదయింది. జిల్లాలో విద్యార్థులు గణితంలో వెనుకబడ్డారు. శనివారం టెన్త్ పరీక్ష ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. కర్నూలు జిల్లాలో మొత్తం ఈ పరీక్షలకు 28,786 మంది విద్యార్థులు హాజరు కాగా 17,439 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 8527 మంది, బాలికలు 8912 మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 68.81 శాతంగా నమోదు కాగా బాలురలో 55.89 శాతంగా నమోదయింది. కర్నూలు జిల్లా టెన్త్ పరీక్ష ఫలితాల్లో 25వ స్థానంలో నిలిచింది. కర్నూలు జిల్లాలో టాపర్లుగా నారాయణ పాఠశాలకు చెందిన పి.సుహితారెడ్డి 597 మార్కులతో టాపర్గా నిలిచింది. కేశవరెడ్డి పాఠశాల చెందిన విద్యార్థి సాయి లిఖిత 595 మార్కులతో రెండో స్థానంలో నిలువగా మూడో స్థానంలో ఆదోనిలోని శ్రీ చైతన్య పాఠశాలలకు చెందిన లక్ష్మీ 594, కర్నూలు లోని రవీంద్ర పాఠశాల చెందిన కీర్తి ప్రియాంక 594, మార్పులు సాధించే జిల్లా టాపర్లుగా నిలిచారు. జిల్లాలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో 17 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. 0శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల కేవలం ఒకటి మాత్రమే నిలిచింది. ఎపి రెసిడెన్షియల్ పాఠశాలలో అత్యధికంగా 96.20శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. ఎయిడెడ్ పాఠశాలల్లో అత్యల్పంగా 37.61శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో క్రిష్ణగిరి మండలం అత్యధికంగా ఉత్తీర్ణత 78 శాతం ఉత్తీర్ణత సాధించిన మండలంగా నిలిచింది. అత్యల్పంగా నమోదైన మండలంగా నందవరం 38 శాతం ఉత్తీర్రకతో నిలిచింది. జిల్లా విద్యార్థులు గణితంలో వెనకంజలో నిలిచినట్లు ఫలితాలలో నిర్ధారణ అయింది. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అత్యధిక మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. కర్నూలులోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 98.1 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ముగ్గురు ఉండగా 570 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 6, 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది విద్యార్థులు ఉన్నారు.

100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు

ప్రజ్ఞా భారతి పాఠశాల, స్వామి వివేకానంద పాఠశాల జిల్లా పరిషత్ హై స్కూల్ పంచలింగాల పాఠశాల, బుధవారపేట నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల , గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కర్నూలు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాల్వబుగ్గ, రవీంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల కర్నూల్ కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల బికాంప్ కర్నూలు, నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కల్లూరు, ఠాగూర్ విద్యానికేతన్ కోడుమూరు, ఆల్ బిస్‌లో పాఠశాల కోడుమూరు, ప్రియదర్శిని హై స్కూల్ ఎమ్మిగనూరు, శ్రీ చైతన్య హై స్కూల్ ఎమ్మిగనూరు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ బనవాసి, రూట్స్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆదోని, ఎపి రెసిడెన్షియల్ హై స్కూల్ బాయ్స్ పత్తికొండ.

తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేస్తున్న విద్యార్థిని సుహితారెడ్డి

టెన్త్ పరీక్ష ఫలితాలు ఇలా ఉన్నాయి

ఉత్తీర్ణత శాతం	సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత శాతం	
బాలురు -55.89	ఫస్ట్ లాంగ్వేజ్	85.16
బాలికలు -65.88	సెకండ్ లాంగ్వేజ్	88.37
మొత్తం శాతం 60.58	థర్డ్ లాంగ్వేజ్	96.77
ఉత్తీర్ణులైన వారి వివరాలు	గణితం	71.93
బాలురు- 8527	సైన్సు	76.27
బాలికలు- 8912	సోషల్	85.94
మొత్తం -17439		

అకాల వర్షం.. అపార నష్టం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉదయం ఉక్కపోత, ఎండ వేడిమి భగభగమంటూనే మరో వైపు సాయంత్రం వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం జిల్లావ్యాప్తంగా కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం బీభత్సవాన్ని సృష్టించింది. అన్నదాతకు నష్టాలను మిగిల్చింది. బలమైన ఈదురు గాలులు వీచడంతో పలు పంటలు నేలకొరిగాయి. మామిడి, బొప్పాయి కాయలు గాలివానకు రాలిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దయింది. మిర్చి కోతకు రావడంతో కోసి ఆరబోసిన మిర్చి తడిసి పాడయింది. వరి పొలాల్లో మీరు చేరడంతో వరి పైరు నీట మునిగింది. అకాల వర్షంతో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

కొనసాగుతున్న యువగళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొనసాగుతోంది. తొలుత డోన్ నియోజకవర్గంలోకి ప్రవేశించిన యాత్ర పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో ముగిసింది. ప్రస్తుతం కర్నూలు నియోజకవర్గంలో సాగుతోంది. అడుగడుగునా పలు వర్గాలు, గ్రామస్తులు, పలు సంఘాల ప్రతినిధులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు.

జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలోకి చెందిన విద్యార్థులు కెంజ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులను సాధించారు. ఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. చిన్నటేకూరు సాంఘిక సంక్షేమ గురుకుల అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఆకాడమీకు చెందిన పదిమంది విద్యార్థులు 90శాతం పర్సంటేజ్ సాధించారు.

ఎర్ర జెండా రెపరెపలు..

కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎర్ర జెండా రెపరెపలాడింది. కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. మేడేస్ఫూర్తితో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

మళ్ళీ ట్రూ అప్...

ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్తు వినియోగదారులపై భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత 9 నెలలుగా ట్రూఅప్ (సర్దుబాటు) ఛార్జీలు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే.. దీనికి అద నంగా ఈనెల నుంచి మరికొంత వసూలు చేయాలని నిర్ణయించారు. ఏపీఈఆర్సీ నుంచి రెండో విడత సర్దుబాటు ఛార్జీలు వసూలు చేసేందుకు ఇప్పటికే అనుమతి వచ్చింది. ఇందులో భాగంగా 2021-22 సంవత్సరానికి సంబం ధించి డిస్కంకు వచ్చిన నష్టాలు పూడ్చు కునేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయనున్నారు. 2021-22 ఏప్రి ల్లో వాడిన యూనిట్లపై ట్రూఅప్ భారాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్లో కలపనున్నారు. ఏ నెలకు సంబంధించిన బిల్లును ఆ నెల వసూలు చేయనున్నారు. అప్పట్లో అధికంగా విద్యుత్తు వాడకం ఉంటే.. ప్రస్తుతం అందుకు సంబంధించిన భారం సామాన్యులపై పడనుంది.



సమస్యలు వింటూ ముందుకు..

- కర్నూలులో యువగళం - లోకేష్‌కు అడుగడుగునా స్వాగతం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/హాస్పిటల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కర్నూలు నగరంలో సాగింది. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని రేడియో స్టేషన్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర బళ్లారి చౌరస్తా వద్ద కర్నూలు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అనంతరం కొత్తబస్టాండ్, మార్కెట్ యార్డ్, లేబర్ కాలనీ, అశోక్ నగర్ మీదుగా ఎస్‌టిబిసి కళాశాల విడిది కేంద్రం వరకు సాగింది. లోకేష్‌ను చూసేందుకు యువత, మహిళలు, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. సమస్యలు వింటూ లోకేష్ ముందుకు సాగారు. నగరంలో తాగునీటి సమస్య, డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ లోకేష్ వద్ద కర్నూలు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు నగరంలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

నగరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

ఛర్మకారుని పలుకరించి..

కర్నూలు బస్టాండు సమీపంలో చెప్పులు కుడుతున్న ఛర్మకారుడు నాగన్నను లోకేష్ పలుకరించారు. కష్టాలు అడిగి తెలుసుకున్నారు. తాను వికలాంగుడినని, రోజూ ట్రైసైకిల్‌పై పందిపాడు నుంచి కర్నూలుకు వచ్చి చెప్పులు కుట్టుకుని జీవనం సాగిస్తున్నానని నాగన్న తెలిపారు. పేద ఛర్మకారులకు రాయితీ రుణాలు అందించి ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

లోకేష్ దృష్టికి పలు సమస్యలు...

పలువురు లోకేష్ దృష్టికి పలు సమస్యలు తెచ్చారు. శ్మశాన స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని క్రైస్తవులు లోకేష్‌ను కలిసి వివరించారు. కర్నూలు 45వ వార్డు లేబర్ కాలనీ వాసులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పక్కా ఇళ్ల కోసం 600 మంది దరఖాస్తు చేస్తే, ఒక్కరికి కూడా ఇవ్వలేదని, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అశోక్ నగర్‌లో టిఎన్‌టియుసి ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిఒ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందించాలని, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను పునరుద్ధరించి, పేదలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని కోరారు.

పేదల కాలనీలోకి వెళ్లి...

కర్నూలు 43వ వార్డులో పేదలు నివసించే కాలనీలోకి వెళ్లిన లోకేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ వర్క్స్ ఎదురుగా గత 30 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నామని, కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే తమకు టిడిపి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్ వాసులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు టిజి.భరత్, గౌరు చరిత, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ మాధవిలత, ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌సి ఫలితాల్లో శ్రీ లక్ష్మి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శ్రీలక్ష్మి విద్యాసంస్థల విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. సోమవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో శ్రీలక్ష్మి విద్యాసంస్థలకు చెందిన 120మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి టాపర్స్ గా నిలిచారు. ఉపేంద్ర రెడ్డి 588, శ్రీవల్లి 583, ఎండి. జెబా 582, పద్మవర్షిణి 578, సాయిచిత్ర - 570, తేజశ్విణి 572, జహెరా 565, జిఎల్ ప్రణీత్ 560 మార్కులు సాధించారు. పాఠశాల యాజామాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాధవి లత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్.ఎస్.సి ఫలితాల్లో విజయాలు సాధించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కషి ఎంతో ఉందన్నారు.

ఎస్ఎస్‌సిలో 'ఆదిత్య విద్యా నిలయం' విజయభేరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కల్లూరులోని ఆదిత్య విద్యా నిలయం విద్యార్థులు పదవ తరగతి ఫలి తాలలో విజయభేరి మోగిం చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వాసు దేవయ్య విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కె.ప్రణీత్ 562, కె.రాజేశ్వరి 562, ఎస్.సాయి నారాయణ 561, ఎం.భార్గవి 561 మా ర్కులు సాధించారన్నారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధిం చారని అన్నారు.

టెన్త్ ఫలితాల్లో సెయింట్ లూర్డ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

కర్నూలు నగరం బి క్యాంప్ లోని సెయింట్ లూర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేల్పుల సుధాకర్ మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక, నిరంతర కృషితో ,అంకితభావంతో శ్రమించే అధ్యాపక బందం జరిపిన కషి తోనే ఈ ఫలితాలు సాధించామన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జాన్ అబ్రహం 578, ధరణి 571, గౌతమ్ 569, కార్తిక్ 527, వెంకట సాయి చరణ్ 451, మనోహర్ 407 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బఫూన్‌కు ఎక్కువ... జోకర్‌కు తక్కువ

ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుండా లోకేష్‌కు కాటసాని సవాల్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా నారాలోకేష్ ఇలా మాట్లాడడం సమంజసం కాదని, ఆయన మాటలు బఫున్‌కు ఎక్కువ.. జోకర్‌కు తక్కువ అన్న చందంగా ఉన్నాయని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆగ్రహం చెందారు. శనివారం తన స్వగహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ బివై.రామయ్య మాట్లాడారు. ఆయన అవగాహనా లేకుండా మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. లోకేష్‌కు ధైర్యం వుంటే తనపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని అన్నారు. సర్కస్‌లో బఫున్ కంటే దిగ జారుడు మాటలు మాట్లాడితే సహించబోమని అన్నారు. యువగళంలో టిడిపి పార్టీ నేతలు కాదు ఫిక్ పాకెట్ గాళ్ళు వస్తున్నారని చెప్పారు. రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు ఏమి చేశారో నారా లోకేష్ చెప్పాలన్నారు. రాయలసీమ నీటి వాటా కోసం రాయలసీమ వాసులుగా పోరాటం చేశామని అన్నారు. అప్పుడు చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు పెట్టారన్నారు. లోకేష్‌కు ఇరిగేషన్ పై అవ గాహన లేదన్నారు. కల్లూరు అర్బన్, ముజఫర్ నగర్‌లో తన భార్య పేరుపైభూములు కొనుగోలుచేశామని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ భూ ముల్లో టిడిపి పార్టీ నేతలే భూ కబ్జాలు చేసి ప్లాట్లు వేసి అమ్ముకున్నారని అన్నారు. మసీదులకు నిధులు భూములు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. టిడిపి పార్టీ నేతకే వక్ఫ్ ఆస్తులను అమ్మేశారన్నారు. తనపై ఆరోపణలు చేసిన వాటిని నిరూపిస్తే రాజకీయాలను వదులుకుంటాను అన్నారు. ఫుట్‌పాత్ వాళ్లు రాసిన స్క్రిప్ట్ చదివి, తాగుబోతుల మాటలు విని తప్పుడు ప్రచారం చేయడం హాస్యా స్పదం అన్నారు. టిడిపి నేత మల్లెల రాజశేఖర్ ఓర్వ కల్లులో భూములు కబ్జా చేశారనీ తను అవినీతిపై చర్చకు సిద్ధంగా వున్నామన్నారు. ఎక్కడ చర్చిస్తారో స్థలం లోకేష్ చెప్పాలని డిమాండ్ చేశారు. లోకేష్ రాజకీయ లబ్ది కోసం కాటసాని రాంభూపాల్ రెడ్డి, భార్య, కుమారుడుపై బురద చల్లెందుకు ప్రయత్నాలు చేశార న్నారు. కర్నూలు, పాణ్యం అభివృద్ధికి తాము కషి చేస్తున్నామన్నారు. అభివద్ధి కోసం ప్రభుత్వానికి డబ్బులు కట్టి మైనింగ్ అధికారుల అనుమతి కోసం గ్రావెల్ తీసు కున్నామని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో టిడిపి నేతలే మైనింగ్ మాఫియా చేశారన్నారు. ఇందులో ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కోసం గ్రావెల్ తీసు కెళ్ళారని, చంద్రబాబు నాయుడు హయాంలో ఓర్వకల్లు మండలం చెందిన అసైన్డ్ భూ ములను తీసుకుని రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. గత టిడిపి పార్టీ హ యాంలో ఓ ఐఎఎస్ అధికారి రైతులకు మేలు చేస్తామని మోసం చేసిన వారు మీరే నన్నారు. టిడిపి పార్టీ చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి దేవాలయం భూములను కబ్జా చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసు కెళ్ళామని చెప్పారు. తనపై చేసిన ఆరోపణలుపై నిరుపించాలని లేనిపక్షంలో మా కార్యకర్తలు అడ్డుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్వేతారెడ్డి, సాన శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు ఇలియాస్, హుసేన్, గడి వేముల జెడ్‌పిటిసి ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, పాణ్యం ఎంపిపి హుసేన్‌బీ,కల్లూరు సింగిల్ విండో అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి , కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ బస్తిపాడు రమ ణారెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాటసాని

టెన్త్ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కర్నూ లు, నంద్యాల ఉమ్మడి జిల్లాల్లోనూ శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల ఎజిఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో మా విద్యార్థులు అత్యధిక మార్కులు 594, 594, 593, 593, 593, 592, 592, 592 సాధిం చారని తెలిపారు. 590 పైన మార్కులు వచ్చిన వారు 13 మంది, 580 పైన మార్కులు 94 మంది, 570 పైన 152 , 550 పైన 390 మంది విద్యార్థులు సాధిం చారని తెలిపారు. ఇంతటి అద్భు తమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యావ్యవస్థకనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువులుగా అర్థమయ్యేవిధంగా పాఠాలు బోధించమేనని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి శ్రీచైతన్య ఉమ్మడి జిల్లాల ఎజిఎం సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్య స్కూలు ఎజిఎం సురేష్‌తో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ,ఉపాధ్యాయులు

లక్ష్మీ తులసి-594

కౌషిక-594

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ఛైర్మన్ జివిఎం మోహన్ , ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌సిలో రవీంద్ర విద్యార్థుల విజయ ఢంకా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

2023 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రవీంద్ర విద్యాసంస్థలు మరోసారి విజయఢంకా మోగించారు. ఇందులో కీర్తి ప్రియాంక 594 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, బి.చైత్ర 593 ద్వితీయ స్థానం, కె జీవన 590 మూడవ స్థానం సాధించి ముందు వరుసలో నిలిచారు. మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 590కి పైగా మూడు, 550 కి పైగా 48, 500కి పైగా మార్కులు 109 మంది విద్యార్థులు సాధించారు.ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య, ఛైర్మన్ జివిఎం. మోహన్ కుమార్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్,వైస్ ఛైర్మన్ వంశీధర్ అభినందనలు తెలిపారు. డైరెక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక, నిరంతర కృషితో,అంకితభావంతో శ్రమించే అధ్యాపక బృందం జరిపిన కృషి ఫలితమే ఈ ఫలితాలు సాధించామన్నారు. జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయి ర్యాంకులలో ముందు వరుసలో నిలిచామన్నారు. ఛైర్మన్ జివిఎం. మోహన్ కుమార్ మాట్లాడుతూ పరిమిత సంఖ్య గల విద్యార్థులతో అత్యధిక సంఖ్యలో ప్రతిభావంతులను తీర్చిదిద్దే విద్యాసంస్థలుగా రవీంద్ర విద్యాసంస్థలు నిలిచి రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తున్నామన్నారు. రవీంద్ర విద్యాసంస్థలను అన్ని విధాల ముందుకు నడిపిస్తున్న విద్యార్థులకు ,అధ్యాపక బందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతాభివందనలు తెలిపారు.

ఎస్ఎస్‌సిలో సాయి సుబ్బయ్య రవీంద్ర విద్యార్థుల విజయ దుందుభి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కరనూలు నగరం మాధవి నగర్ లోని రవీంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీ లోని రవీంద్ర టాలెంట్ స్కూల్ విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య విద్యార్థులకు అభినందనలు తెలి పారు. విద్యార్థులు సి.హర్షిత 564, జి.కీర్తి 558, నభి లతీఫ్ 553, రక్షిత్ 552, ఆకాష్ 544, ప్రవళ్ళిక 544, పార్థసారథి 535,అయేషా 522, సంజీవని 519, జయంత్ 518, అబ్దుల్ మోహి 506, పరిమళ 505 మార్కులు సాధించారు. నూరుశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పిబివి.సుబ్బయ్య అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు విద్యార్థులతో పిబివి సుబయ్య

బనవాసి గురుకుల పాఠశాలలో
17 ఏళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని బనవాసి ఎపిఆర్ఎస్ గురుకుల పాఠశాల 17 ఏళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లోనూ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. బనవాసి ఎపిఆర్ఎస్ గురుకుల పాఠశాలలో మొత్తం 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 63 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారు. 14 మంది విద్యార్థులు 452-500 మార్కులు సాధించారు. ముగ్గురు విద్యార్థులు 450 మార్కులు సాధించారు. హెచ్.వాసంతి (581), కె.అక్షయ (577), డిబి.అంజలి (577), వై.మాధవి (573), ఎం.ఫర్జానా (572), సాయి విశ్వజ (572), కె.గౌతమి (571), పి.సుస్మిత (570) మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను శనివారం ప్రిన్సిపల్ సాజిదా వేగం అభినందించారు.

ఘనంగా బసవేశ్వర విగ్రహం ఊరేగింపు

ప్రజాశక్తి - ఆదోని

స్వామివారి విగ్రహాన్ని వీధుల్లో ఊరేగిస్తున్న భక్తులు

బసవేశ్వర విగ్రహాన్ని వీరశైవ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులు ఊరేగించారు. శనివారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ, కల్లుమఠం నుంచి ఎమ్మిగనూరు సర్కిల్, ఆర్ట్స్ కళాశాల మీదుగా ప్రతిష్టాపన ప్రాంతానికి విగ్రహాన్ని తరలించారు. వాహనానికి ముందు వేలాది మంది భక్తులు, మహిళలు కలశాలను చేతబట్టి ముందుకు సాగారు. ఈ సందర్భంగా వీరశైవ సేవా సంఘం అధ్యక్షులు శివ రుద్రప్ప మాట్లాడారు. పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు ముఖ ద్వారం వద్ద ఆదివారం బసవేశ్వర క్యాంస విగ్రహాన్ని కాశీ పీఠాధిపతులు ఆవిష్కరిరన్నారు. ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మండల టాపర్‌గా 'విజేత'

ప్రజాశక్తి - ఆస్పరి

పదో తరగతి ఫలితాల్లో విజేత స్కూల్ విద్యార్థి ఆర్‌బి.జితేంద్ర సింగ్ 586 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మండల చరిత్రలోనే పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి చరిత్ర సృష్టించి స్కూల్ ఖ్యాతిని పెంచారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని విద్యార్థి ఆర్‌బి.జితేంద్ర సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. విజేత స్కూల్‌లో కె.హసీన 535, ఎస్.విజయ్ కుమార్ 511, ఎం.షారుక్ 533, కె.వైష్ణవి 523, వై.కావేరి 508, కె.రాధిక 503 మార్కులు సాధించారు. ఆస్పరి జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి కె.మల్లేశ్వరి 540, మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ నిలిచినందుకు ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు. జోహరపురం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి బి.శివకుమార్ 533, కారుమంచి జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి వి.రాధిక 512, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి జి.తులసి 510 మార్కులు సాధించారు. పదో తరగతి ఫలితాల్లో మండలం మొత్తం 57 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఇఒ రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు.

పచ్చని చెట్లకు నిప్పు

ప్రజాశక్తి - ఆలూరు

చెట్టుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

ఆలూరు - బళ్లారి రహదారికి ఇరు వైపులా ఉన్న చెట్లు నేలకూలుతున్నాయి. వేప, చింత చెట్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. చెట్లు కనుమరుగవుతున్నాయి. చెట్లను సంరక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం ఆలూరు మీదుగా కర్నూలు, ఆదోని, బళ్లారికి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. దారికి ఇరువైపులా చెట్లు ఉండడంతో ప్రయాణికులు సేద తీరుతున్నారు. పచ్చని చెట్లకు నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

జిడిపి నుంచి ఎత్తిపోతల ద్వారా
తాగు, సాగునీరందించాలి

- ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలో ఎల్ఎల్‌సి ఆయకట్టును స్థిరీకరించి గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా వివిధ గ్రామాలకు తాగు, సాగునీరందించాలని రాయలసీమ విద్యావంతుల వేదిక, రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఎల్ఎల్‌సి కాలువ, గాజులదిన్నె ప్రాజెక్టు ఉన్నప్పటికీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేసవిలో అలువాల, చిన్ననేలటూరు, పెద్దనేలటూరు, కులుమాల, చిన్నమర్రివీడు, పెద్దమర్రివీడు గ్రామాల్లో తాగునీరు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు స్పందించి ఎల్ఎల్‌సి ఆయకట్టును స్థిరీకరించి గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా చివరి భూములకు సాగునీరందించడంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు తాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావంతుల వేదిక నాయకులు పాణి, బజారప్ప, నాగన్న, మాబువలీ, జయమ్మ, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రసాద్, జిల్లా నాయకులు హనీఫ్, ఐఎఫ్‌టియు ఏసేపు, సంజీవ, కెవిపిఎస్ కరుణాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సరుకులు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ వెంకటలక్ష్మి

రేషన్ కార్డుదారులకు జొన్నలూ పంపిణీ

- తహశీల్దార్ వెంకటలక్ష్మి

ప్రజాశక్తి - ఆదోని

రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ప్రతినెలా పంపిణీ చేసే బియ్యంతో పాటు ఒక కిలో జొన్నలు పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలోని ఇందిరాగాంధీ నగర్‌లో ఎండియు వాహనం ద్వారా ప్రజలకు బియ్యంతో పాటు కిలో జొన్నలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు బియ్యం, కందిపప్పు, చక్కెర, జొన్నలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్ వలీబాష ఉన్నారు.

'పది'లో సత్తా చాటిన 'మోడల్' విద్యార్థి

- మండల టాపర్‌గా తస్లీమా

ప్రజాశక్తి - ఆలూరు

పది ఫలితాల్లో ఆలూరు మోడల్ స్కూల్ విద్యార్థి తస్లీమా సత్తా చాటారు. 561 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఆలూరు జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి అమృత సాయి 561 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. మండలంలో మొత్తం 769 మంది పరీక్షలు రాయగా 360 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ కోమల దేవి శనివారం తెలిపారు. మండల టాపర్‌గా నిలిచిన తస్లీమాను ప్రిన్సిపల్ వీరేశ్, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సుధారాణి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

'పది'లో ప్రతిభ ప్రభంజనం

ప్రజాశక్తి - కౌతాళం

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో భాస్కర్ శెట్టి 568, ఉదయ్ కుమార్ 557, వినయ్ కుమార్ 553, దర్శన్ 542 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శనివారం ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, కార్యదర్శి మైనుద్దీన్ మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతోపాటు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

- కెవిపిఎస్ మండల కార్యదర్శి హనుమంతు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

కౌతాళం మండలం కరణి గ్రామంలో దళిత మారయ్యను కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. శనివారం కెవిపిఎస్ మండల కార్యదర్శి హనుమంతు, మండల కమిటీ నాయకులు ఫిలిప్, ప్రకాష్, ముక్కురన్న మాట్లాడారు. కరణి గ్రామానికి చెందిన బోయ శ్రీరాములు, అయ్యమ్మలు మారయ్యను అసభ్యకరంగా దూషించారని తెలిపారు. వీరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మారయ్య కౌతాళం పోలీసు స్టేషన్‌ను ఆశ్రయిస్తే ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

మండల టాపర్‌గా నాగులదిన్నె విద్యార్థి

ప్రజాశక్తి - నందవరం

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని నాగలదిన్నె జడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థి జె.శేఖర్ 569 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. నందవరం హై స్కూల్ విద్యార్థి వీర మణికంఠ ద్వితీయ స్థానం, ముగతి ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంబి.గోవిందు తృతీయ స్థానంలో నిలిచారు. మండలంలో 522 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 119 మంది ఉత్తీర్ణత సాధించారు.

వైసిపి నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని వగరూరు, తిమ్మాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ సర్పంచి నారాయణను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన శనివారం గ్రామానికి చేరుకొని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరమైనా వెంటనే తనకు సమాచారం అందించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఉన్నారు.

9న ద్విచక్ర వాహనాల వేలం : సిఐ

ఎమ్మిగనూరు రూరల్ : కర్ణాటక మద్యం అక్రమ రవాణా, వివిధ నేరాల్లో సీజ్ చేసిన 15 ద్విచక్ర వాహనాలకు కర్నూలు సెబ్ జాయింట్ డైరెక్టర్ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఈనెల 9న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ జయరాముడు శనివారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు తగిన డిపాజిట్ చెల్లించాలని కోరారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిణి సుజాత

ప్రజాశక్తి - ఆదోని

గ్రంథాలయ ఆదోని శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాన్ని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిణి కె.సుజాత కోరారు. శనివారం గ్రంథాలయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 8 నుంచి జూన్ 11 వరకు 40 రోజులపాటు విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణ తరగతుల్లో నీతి కథలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, పెయింటింగ్, మ్యూజిక్, డ్యాన్స్, డ్రామా, యోగా తదితర అంశాల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. స్టేజ్ ఫియర్ పోగొట్టడం, మేధాశక్తిని పెంపొందించడమే వేసవి శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. వేసవి సెలవులను వృథా చేసుకోకుండా తల్లిదండ్రులు పిల్లలను వేసవి విజ్ఞాన శిబిరానికి పంపాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని మండల టాపర్‌గా నిలిచిందని చిప్పగిరి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ తెలిపారు. శనివారం ఆయన చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. చిప్పగిరికి చెందిన రాముడు, గంగమ్మల కుమార్తె వనీషా 538 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారని తెలిపారు. చిప్పగిరి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అంతా వనీషాకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ధీటుగా తమ పాఠశాలలో చదివిన విద్యార్థిని టాపర్‌గా నిలవడం పాఠశాలకు గర్వకారణమన్నారు.

సులువాయి జడ్‌పి ఉన్నత పాఠశాల టాప్

- రెండో స్థానంలో ఇంగలదహాల్

ప్రజాశక్తి - హొళగుంద

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని సులువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 88.10 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 76.56 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో నిలిచింది. ఎల్లార్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 58.82 శాతం ఉత్తీర్ణతతో మూడో స్థానంలో నిలిచింది. హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 48.63 శాతం ఉత్తీర్ణతతో నాలుగో స్థానంలో నిలిచినట్లు ఎంఇఒ ఈరన్న శనివారం తెలిపారు. మండల టాపర్‌గా పి.శ్రావణి 569 నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

120 ఏళ్ల తర్వాత బీరలింగేశ్వర పెద్ద దేవర

- వేల సంఖ్యలో హాజరయిన భక్తులు

ప్రజాశక్తి - నందవరం

120 ఏళ్ల క్రితం జరిపిన శ్రీబీర లింగేశ్వర స్వామి పెద్ద దేవరను శనివారం వైభవంగా నిర్వహించారు. ఐదురోజుల పాటు నందవరంతో సహా 72 పల్లెల కురువ సంఘం పెద్దలు, నందవరం గ్రామ పెద్దల సమక్షంలో శ్రీబీరలింగేశ్వర స్వామి పెద్ద దేవరను నిర్వహించారు. శుక్రవారం నందవరం బీరలింగేశ్వర స్వామి, హెచ్.మురవణి మాతా శ్రీచౌడేశ్వరిదేవి, సూగూరు వీరనాగప్ప స్వామి, చిన్నహ్యాట బీరప్ప స్వామి, కె.తిమ్మాపురం బీరప్ప స్వామి పల్లకీలు ఊరేగింపుగా వెళ్లి, శనివారం గంగవరం గ్రామంలో పవిత్ర గంగ పూజ నిర్వహించారు. నందవరం చోడేశ్వరి దేవి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా స్వామి వార్ల పల్లకీలు ఊరేగింపు నిర్వహించారు. శ్రీబీర లింగేశ్వర దేవాలయంలో ఉదయాన్నే స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజలు నిర్వహించారు. పెద్ద దేవరకు 72 గ్రామాల ప్రజలే గాక తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి భారీ ఎత్తున భక్తులు హాజరు కావడంతో గ్రామం కిటకిటలాడింది. ప్రస్తుత భక్తులు ఏనాడూ చూడలేని సుడిబండి రథోత్సవాన్ని దేవాలయం నుంచి పెద్ద బీరప్ప దేవాలయం వరకు మహా రథోత్సవం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఐదురోజులపాటు వసతి, అన్నదానం, తాగునీటి సౌకర్యాలు కల్పించారు. పెద్ద దేవరలో ఎలాంటి అసాంఘిక సంఘటనలూ జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పల్లకిలో ఊరేగుతున్న బీరలింగేశ్వరుడు

'పది'లో తగ్గిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి - గోనెగండ్ల

పదో తరగతి ఫలితాల్లో మండలంలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలోని 7 జిల్లా పరిషత్ పాఠశాలలు, 1 కెజిబివి, ఎపి మోడల్ పాఠశాలతో కలిపి మొత్తం 9 ఉన్నత పాఠశాలల నుంచి 292 మంది బాలికలు, 289 మంది బాలురు పదో తరగతి పరీక్షలు రాశారు. 138 మంది బాలికలు, 119 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. మండలవ్యాప్తంగా 44.23 శాతంగా ఉత్తీర్ణత నమోదయిందని ఎంఇఒ కె.వినోద్ కుమార్ శనివారం తెలిపారు. అధికారులు అన్ని చర్యలూ తీసుకున్నప్పటికీ గతేడాదితో పోలిస్తే ఈఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గింది. గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 33 శాతం ఉత్తీర్ణులు కాగా జి.సాయి జస్వంత్ 550 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. హెచ్.కైరవాడి పాఠశాల 43 శాతం, కులుమాల 64, ఎర్రబాడు 76 శాతం సాధించగా బి.జాహ్నవి అనే విద్యార్థిని 541 మార్కులు సాధించారు. చిన్న మర్రివీడు 73 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఎపి మోడల్ పాఠశాలలో 98 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 77 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అన్ని పాఠశాలల కంటే అధికంగా 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ తెలిపారు. పాఠశాల నుంచి జి.అజయ్ కుమార్ 548, షేక్ సల్మాన్ 547, కురువ తరుణ్ 546, జి.లోకేశ్వర రెడ్డి 545 అత్యధిక మార్కులు సాధించారు.

'పది'లో అక్షరశ్రీ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని అక్షరశ్రీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ పాఠశాల డైరెక్టర్ ఎం.మేఘనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. జ్ఞాపక్ 588/600 మార్కులు, తన్వీర్ ఫాతిమా 587/600, హిమబిందు, రుషితలు 586/600 మార్కులతో మండలంలోనే ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను, సాధించిన విద్యార్థులను అభినందించారు.

మిల్టన్ గ్రామర్ విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో మిల్టన్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 22 మంది ఉన్నారని పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ మోహన్ శనివారం తెలిపారు. పిఎమ్‌డి.రహీం ఖాన్ 574 మార్కులు, హాసిని 573, కీర్తన 572 మార్కులు సాధించారని చెప్పారు.



సాయి భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల : సాయి భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో లిఖిత్ రాయల్ 589 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారని కరస్పాండెంట్ బీసీ.దుర్గేష్ తెలిపారు 80.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

కిడ్డీస్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో కిడ్డీస్ విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కరస్పాండెంట్లు కేశవ నారాయణరెడ్డి, చిన్నపురెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో బాణసంచా పేలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ విద్యాసంస్థల్లో ఈఏడాది 248 మంది పదో తరగతి పరీక్షకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో మేకల ఈషిత, తమ్మలి విద్యాసాగర్ 592 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. 591 మార్కులతో కె.సాయి ఉజ్వల, పోతుల వర్షిత ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. కుల్లూరు స్నిగ్ధ 590 మార్కులు సాధించి తృతీయ స్థానం కైవశం చేసుకుందని కొనియాడారు. ప్రతిభ కనబరిచిన వారిని పలువురు అభినందించారు.

విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

మెరిసిన 'నేషనల్' విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో నేషనల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని నేషనల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి.గోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ఘన విజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి ప్రశంసనీయమన్నారు. ఉజ్వల 580 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. జయశ్రీ 576, దివ్య 573 మార్కులతో ద్వితీయ, తృతీయా స్థానాల్లో నిలిచి ప్రతిభ కనబరిచారన్నారు. ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, సత్యశ్రీ ఉన్నారు.

పదో తరగతిలో 59 శాతం ఉత్తీర్ణత

- ఎఫ్ఆర్ హైస్కూల్ 553 మార్కులతో మండల టాపర్

ప్రజాశక్తి - దేవనకొండ

పదో తరగతి ఫలితాల్లో దేవనకొండ మండలం 59 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 693 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 409 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి రిషికేష్ 553 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రిషితరెడ్డి 539 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కప్పట్రాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత అత్యల్పంగా 15 శాతానికి పడిపోయింది. దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులకు 101 మంది ఉత్తీర్ణత సాధించారు. మహ్మద్ రఫీ అనే విద్యార్థి 535 మార్కులతో స్కూలు టాపర్‌గా నిలిచారు. తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 247 మంది విద్యార్థులకు 105 మంది, పి.కోటకొండలో 72 మందికి గానూ 41 మంది, కప్పట్రాళ్లలో 26 మందికి కేవలం 4గురు, గుండ్లకొండలో 54 మందికి 47 మంది, కుంకనూరులో 41 మందికి 36 మంది, కె.వెంకటాపురంలో 13 మందికి 8 మంది, కరివేములలో 25 మందికి 9 మంది., కెజిబివి బాలికల పాఠశాలలో 35 మందికి 26 మంది, ఎఫ్ఆర్ హైస్కూల్‌లో 25 మందికి 23 మంది, రెయిన్‌బో పాఠశాలలో 12 మందికి 9 మంది ఉత్తీర్ణత సాధించారు.

'అమరావతి'లో వంద శాతం ఉత్తీర్ణత

- కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న యాజమాన్యం

అమరావతి ఇంటర్నేషనల్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ తెలిపారు. శనివారం స్కూల్ ఆవరణలో మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకుని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో బాలికల్లో అంకిత (578/600) ప్రథమ స్థానం, హర్షిత (574/600) ప్రతిభ చాటారని తెలిపారు. బాలురులో జాషువ (577/600) మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. ఈ ఫలితాల ఆధారంగానే ఉన్నత చదువుల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అమరావతి పాఠశాల ప్రిన్సిపల్ రాజా రాజేశ్వరి, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

'పది'లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరులోని ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. విశాలాక్షి 546/600, పవన్ కుమార్ 545/600, దిరాజ్ కుమార్ రెడ్డి 532/600, వరలక్ష్మి 530/600, సుభాష్ చంద్రబోస్ 516/600, లక్ష్మీ రెడ్డి 501/600 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. ఎపి మోడల్ స్కూల్‌లో 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 53 మంది ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో 75.7 శాతం ఉత్తీర్ణత నమోదయింది. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన, ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రంగన్న, అధ్యాపక బృందం శనివారం అభినందనలు తెలిపారు. మండలంలోని దొడ్డిమేకల జడ్‌పిహెచ్ స్కూల్‌లో చదువుతున్న కురువ కార్తీక్ 556/600 మార్కులతో మండల టాపర్‌గా

పదిలో సబ్ డివిజన్‌లో 'శ్రీవైష్ణవి'

- 590 మార్కులతో టాపర్‌గా శైలజ

- మండలంలో 1, 2, 3, 4 స్థానాల్లో శ్రీవైష్ణవి విద్యార్థులు

- కలెక్టర్‌గా సేవలు అందించాలనేది ఆశయం : శైలజ

ప్రజాశక్తి - మంత్రాలయం

పదో తరగతి ఫలితాల్లో ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని మంత్రాలయంలో ఉన్న శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల రికార్డు సృష్టించింది. విద్యార్థిని కురువ శైలజ 590 మార్కులతో ఉత్తీర్ణత సాధించి రికార్డు బద్దలు కొట్టింది. జీనియస్, గ్లోబల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్, ప్రధానోపాధ్యాయులు ఎస్.రాఘవేంద్రలు పాఠశాలను నిర్వహిస్తున్నారు. శనివారం వారు మాట్లాడారు. శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అనతి కాలంలోనే సబ్ డివిజన్ పరిధిలో రికార్డు సొంతం చేసుకుందని తెలిపారు. మండలంలో 1, 2, 3, 4 స్థానాల్లోనే కాక మొత్తం పది మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారని చెప్పారు. శ్రీవైష్ణవి పాఠశాల నుంచి మొత్తం 51 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారని తెలిపారు. 46 మంది విద్యార్థులు (90.26 శాతం) ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కాచాపురం గ్రామంలోని సామాన్య రైతు కుటుంబానికి చెందిన కురువ శైలజ, తండ్రి లేకున్నా తల్లి ప్రోత్సాహంతో ఉపాధ్యాయుల శిక్షణతో 590 మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాల పేరుపై చరిత్ర సృష్టించారని చెప్పారు. సి.అఖిల్ 575 ద్వితీయ స్థానం, ఇ.మణికంఠ 569 తృతీయ స్థానం, టి.జాగృతి 564 నాలుగో స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శైలజ, అఖిల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయిలు తినిపించి అభినందించారు. విద్యార్థిని శైలజ మాట్లాడుతూ... తన విజయానికి తల్లి మల్లమ్మ, సోదరులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. కలెక్టర్ కావాలని తన ఆశయమని, ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఉన్నత చదువులు చదువుతానని చెప్పారు. ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు అశ్విని, ఎస్.యూనస్, టి.ఆదిబసవనగౌడ్, కె.మురుగేంద్ర, కార్తీక్, ఎం.సుదర్శన్, సింధూజ, దివ్య ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

మండలంలో మెరిసిన ఆణిముత్యాలు

పదో తరగతి ఫలితాల్లో మండలంలో ఆణిముత్యాలు మెరిసి పాఠశాలలకు మంచి పేరు తీసుకొచ్చారు. శనివారం ఎంఇఒ మొహీనుద్దీన్ మాట్లాడారు. మండలంలో మొత్తం 796 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 345 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి కె.శైలజ 590 మార్కులతో, నిఖిల్ 575 మార్కులతో టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ నుంచి లక్ష్మీనారాయణ 542, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కె.ఉపేంద్ర 527, మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అశ్విని 523, తుంగభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గరా నిథిన్ 516, వగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నగరి అమూల్య 505 మార్కులు సాధించారని తెలిపారు.



రైతులకు భరోసా కల్పించాలి

- దెబ్బతిన్న ప్రతి పంటనూ గుర్తించి నివేదికలు తయారు చేయాలి
- ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి కోన శశిధర్
- పంట పొలాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలన

పడిపోయిన వరి పైరును పరిశీలిస్తున్న ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ సామూన్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని, అది అధికారుల బాధ్యతని ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి కోనా శశిధర్ తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంలోని జిసి పాలెం, జి.లింగాపురం, రామాపురం, సంత జుటూరు, చిన్నదేవలాపురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి కోనా శశిధర్, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతన్నలను ఆదుకునేందుకు నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతు పొలం వద్దకు వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు. నారాయణ పురం గ్రామంలోనే 650 హెక్టార్లలో వరి పంట నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక నివేదిక తయారు చేశారన్నారు. నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, రసాయన ఎరువులు రైతులకు అందించనున్నట్లు చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు అనంతరం వారు నారాయణపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు పకడ్బందీగా పని చేయాలని, వ్యవసాయ శాఖ సిబ్బంది వారి పరిధిలోని గ్రామాల్లో నివేదికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, ఎంపిడిఒ వాసుదేవ గుప్తా, వెలుగు ఎపిఎం రాజశేఖర్ రెడ్డి, సర్పంచి ఎండూరు సరిత, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నష్టపరిహారాన్ని లెక్కించండి

- ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి కోన శశిధర్

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి నష్టపరిహారాన్ని లెక్కించాలని ఐటి అండ్ సి శాఖ కార్యదర్శి, స్పెషల్ అధికారి కోన శశిధర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. నష్ట పోయిన ప్రతి రైతును కలిసి ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా కల్పించాలని చెప్పారు. కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటనరీ హాలులో వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, స్పందన గ్రీవెన్స్ క్వాలిటీ డిస్పోజల్‌పై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌తో కలిసి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3012 హెక్టార్లలో వివిధ రకాల పంటలు, 123 హెక్టార్లలో ఉద్యాన పంటలు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్నాయని, మరో రెండు రోజులపాటు వర్షం ఉన్న నేపథ్యంలో దెబ్బతిన్న పంటల ప్రతి రైతు పొలం దగ్గరకు వెళ్లి స్వయంగా పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న పంట ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జెసికి సూచించారు. వర్షం పడితే మధ్య దళారులు మార్కెట్ యార్డులలో అతి తక్కువ ధరకు వేలం పాట పాడుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం అతి ముఖ్యమైన కార్యక్రమం ప్రజల నుండి వచ్చే వినతుల్ని సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 9వ తేదీ నుండి ప్రవేశపెడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, పశు సంపద, నష్టపోయిన శాఖల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పెషల్ అధికారికి వివరించారు. జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. జిల్లాలోని ఏడెనిమిది మండలాలు అకాల వర్షానికి ప్రభావిత మయ్యాయన్నారు. శ్రీశైలంలో కొన్ని గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కే.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి కామేశ్వరరావు, ఆత్మకూరు, నంద్యాల ఆర్డీవోలు ఎం.దాసు, శ్రీనివాసులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం..

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉదయం ఉక్కపోత, ఎండ వేడిమి భగభగమంటూనే మరో వైపు సాయంత్రం వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం జిల్లా వ్యాప్తంగా కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం బీభత్సాన్ని సృష్టించింది. అన్నదాతకు నష్టాలను మిగిల్చింది. బలమైన ఈదురు గాలులు వీయడంతో పలు పంటలు నేలకొరిగాయి. మామిడి, బొప్పాయి కాయలు గాలివానకు రాలిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దయింది. మిర్చి కోతకు రావడంతో కోసి ఆరబోసిన మిర్చి తడిసి పాడయింది. వరి పొలాల్లో నీరు చేరడంతో పైరు నీట మునిగింది. అకాల వర్షంతో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

కొనసాగుతున్న యువగళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొనసాగుతోంది. తొలుత డోన్ నియోజకవర్గంలోకి ప్రవేశించిన యాత్ర పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో ముగిసింది. ప్రస్తుతం కర్నూలు నియోజకవర్గంలో సాగుతోంది. అడుగడుగునా పలు వర్గాలు, గ్రామస్తులు, పలు సంఘాల ప్రతినిధులు లోకేష్ ను కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు.

జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులను సాధించారు. ఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. చిన్నటేకూరు సాంఘిక సంక్షేమ గురుకుల అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఆకాడమీకు చెందిన పది మంది విద్యార్థులు 90 శాతం పర్సంటేజ్ సాధించారు.

ఎర్ర జెండా రెపరెపలు..

కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎర్ర జెండా రెపరెపలాడింది. కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. మేడే స్ఫూర్తితో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

మళ్ళీ ట్రూ అప్...

ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్తు వినియోగదారులపై భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత 9 నెలలుగా ట్రూఅప్ (సర్దుబాటు) ఛార్జీలు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే.. దీనికి అదనంగా ఈనెల నుంచి మరికొంత వసూలు చేయాలని నిర్ణయించారు. ఏపీఈఆర్సీ నుంచి రెండో విడత సర్దుబాటు ఛార్జీలు వసూలు చేసేందుకు ఇప్పటికే అనుమతి వచ్చింది. ఇందులో భాగంగా 2021-22 సంవత్సరానికి సంబంధించి డిస్కంకు వచ్చిన నష్టాలు పూడ్చుకునేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయనున్నారు. 2021-22 ఏప్రిల్లో వాడిన యూనిట్లపై ట్రూఅప్ భారాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్లో కలపనున్నారు. ఏ నెలకు సంబంధించిన బిల్లును ఆ నెల వసూలు చేయనున్నారు. అప్పట్లో అధికంగా విద్యుత్తు వాడకం ఉంటే ప్రస్తుతం అందుకు సంబంధించిన భారం సామాన్యులపై పడనుంది.

ఈ వారం నంద్యాల

13లోపు రీ కౌంటింగ్‌కు దరఖాస్తు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జవాబు పత్రాలు రీకౌంటింగ్ చేసుకోవాల్సిన అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ లోపల ఒక్కోక్క సబ్జెక్టు కు రూ.500 చెల్లించి సిఎఫ్ఎంఎస్ చలాన్ ద్వారా అప్లై చేసుకోవచ్చునని జిల్లా విద్యాధికారి అనురాధ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జవాబు పత్రాల ఫొటో కాపీ, పునఃధృవీకరణ (రీ వెరిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.1000 చొప్పున ఈ నెల 13లోపు సిఎఫ్ఎంఎస్ చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'పది'లో జిల్లా చివరి స్థానం

- మొత్తం 60.39 శాతం ఉత్తీర్ణత
- రెండు పాఠశాలల్లో ఒక్కరూ పాస్ కాని వైనం
- ఫెయిల్ అయ్యానని ప్యాపిలి మండలంలో విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలయిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నంద్యాల జిల్లా చివరి స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా మొత్తం 60.39 శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లావ్యాప్తంగా 22,456 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13,562 మంది పాసయ్యారు. అందులో బాలురు 6,669 మంది, బాలికలు 6,893 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. 100 శాతం 14 స్కూల్స్, , 60 శాతం మూడు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాయి. సున్నా ఉత్తీర్ణత సాధించిన పాఠశాలు రెండు ఉన్నాయి. అందులో డోన్‌లోని వాసవి ఇంగ్లీష్ మీడియం స్కూల్, పాణ్యం మండలం తమ్మరాజు పల్లె జడ్పీ హైస్కూల్ ఉన్నాయి. జిల్లాలో 60.39 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో చివరి స్థానంలో నిలవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పదిలో ఫెయిలయ్యాయని.. ప్రాణం తీసుకుంది..

ప్యాపిలి : ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామానికి చెందిన వేల్పుల కామేశ్వరి శనివారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఫెయిల్ కావడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కామేశ్వరి ప్యాపిలి కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదువుతూ ఎస్ఎస్‌సి పరీక్షలు రాసింది. ఫలితాల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుమార్తె ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

విద్యార్థిని వేల్పుల కామేశ్వరి (ఫైల్)

25 నుండి మహా కుంభాభిషేకం

- ఏర్పాట్లను సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మహా కుంభాభిషేకం ఏర్పాట్లపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సమీక్షించేందుకు శుక్రవారం రాత్రి శ్రీశైలం చేరుకున్నారు. శనివారం ఉదయం మహా కుంభాభిషేకం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా కుంభాభిషేకం ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కుంభాభిషేకంలో జరగాల్సిన కైంకారాలన్నీ శాస్త్రోక్తంగా పరిపూర్ణంగా నిర్వహించాలని వేదపండితులకు సూచించారు. సమావేశంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి లవన్న, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈఓలు, దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి పండిత వీరభద్ర దైవజ్ఞ పర్యవేక్షకులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి : రెండు రోజుల పర్యటనకు వచ్చిన దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మంత్రి కుటుంబ సమేతంగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి లవన్న, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ముందుగా మల్లికార్జున స్వామి, ఆ తర్వాత అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా, ప్రసాదాలను, జ్ఞాపికను, శేష వస్త్రాలను ఇఒ అందజేశారు.

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పదిలో 'విశ్వశాంతి' విద్యార్థుల ప్రతిభ

- తాలూకా టాపర్‌గా ఊర్మిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పదవ తరగతి ఫలితాల్లో ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థిని ఊర్మిక 589 మార్కులు సాధించి ఆళ్లగడ్డ తాలూకా టాపర్‌గా నిలిచింది. అలాగే భూమా తేజస్వి 582, అంబటి ప్రణీత 581, ఈడిగే వెంకట కిరణ్ 580, నారాయణ మధు హారిక 579, నారాయణ నాగస్రావ్య 575 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మెలకువలతో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు.

ఊర్మిక (589)

మండల టాపర్‌గా 'మోడల్' విద్యార్థి

ప్రజాశక్తి - అవుకు

ఎస్ఎస్‌సి ఫలితాల్లో అవుకు పట్టణంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థి షేక్ మహమ్మద్ సమీర్ 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అవుకు మండలంలో 14 పాఠశాలలకు గాను 497 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 285 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ శ్రీధర్ రావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో 583 మార్కులతో భూమన సాయి సంతోష్ రెండవ స్థానం, పట్టణంలోని మదర్ మోడల్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి 582 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు.

షేక్ మహమ్మద్ సమీర్

'గడప గడప'ను విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో ఈ నెల 8, 9వ తేదీల్లో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి నాయకులను, కార్యకర్తలను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని చెప్పారు. మండల సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంబటి గురివిరెడ్డి

ఎస్ఎస్‌సిలో 'గురురాజ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాలలో సంచలన విజయాలు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు వైకె.ప్రహ్లాద్ రెడ్డి 592, ఇ.దస్తగిరి రెడ్డి 591తో పాటు 589, 587, 586, 585, 584, 583, 582, 581 ఇలా వరుసగా అత్యధిక మార్కులు సాధించారన్నారు. 550 మార్కులు పైగా 70 మంది, 500 మార్కులు పైగా 131 మంది సాధించారని తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారని చెప్పారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులకు, చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులను అభినందిస్తున్న డైరెక్టర్ మౌలాలి రెడ్డి

ఎస్ఎస్‌సిలో 'బాల అకాడమీ' విజయభేరి

ప్రజాశక్తి - నంద్యాల

పదో తరగతి పరీక్షా ఫలితాలలో బాల అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు షేక్. అఫియా నఫీస్ 585, షేక్ అబ్దుల్లా 582, కె.యశ్వంత్ 580, మహీన్ 576, ఫర్హీన్ 575, శ్రీనివాస్ నాయుడు, యస్.జుబేర్ 573 మార్కులు సాధించారని చెప్పారు. 550 మార్కులకు పైగా 12 మంది, 500 పైగా 29 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక విజేత అని, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మెలుకువలతో విద్యాబోధన, సాధారణ విద్యార్థులతో అసాధారణ ప్రతిభను కనపరచేలా బాల అకాడమీ కీర్తిప్రతిష్ఠలు నింగికెగసేలా చేశాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఇళ్లను త్వరగా ప్రారంభించుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

జగనన్న గృహ లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకుని ప్రారంభించుకోవాలని ఎంపిడివో సుబ్బరాజు, తహసీల్దార్ దోని ఆల్‌ఫ్రెడ్ తెలిపారు. శనివారం మండలంలోని ఇటిక్యాల, కనకాద్రిపల్లి గ్రామాల్లో లే అవుట్‌లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుడా ఫేజ్-2 కింద 9 గ్రామ పంచాయతీలకు ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈ మద్దిలేటి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల సహకారం మరువలేనిది : బిసి రాజారెడ్డి

- హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె

సేవా కార్యక్రమాల్లో తన అన్నదమ్ముల సహకారం మరువలేనిదని మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం బిసి రాజారెడ్డి శనివారం పట్టణంలోని హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిసి గుర్రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి బిసి గుర్రెడ్డి 1993లో మరణించారని, అప్పటి నుండి ఆయన పేరు మీద 1994 నుంచి ప్రతి సంవత్సరం పేదలకు, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం 70 మంది హమాలీలకు రూ.67 వేల విలువచేసే దుస్తులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రజలందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి క్రమశిక్షణకు, నిక్కచ్చితనానికి మారుపేరు అన్నారు. గుర్రెడ్డితో తనకు ఎంతో స్నేహ సంబంధాలు ఉండేవని తెలిపారు. బిసి గుర్రెడ్డి కలలను, ఆశయాలను ఆయన కుమారుడు బిసి రాజారెడ్డి నెరవేరుస్తుండడం అభినందనీయమన్నారు. బనగానపల్లె పట్టణంలో నీటి కొరతను తీర్చిన ఘనత బిసి రాజారెడ్డికే దక్కుతుందని తెలిపారు. పెద్ద కుమారుడు బిసి బాల తిమ్మారెడ్డి సైతం వారి కుటుంబానికి దిక్సూచిలా ఉంటూ సలహాలు, సూచనలు ఇస్తూ ఉండేవారని, ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా బిసి బాల తిమ్మారెడ్డి మృతికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. రిటైర్డ్ హెచ్ఎం ఐఎన్ పక్కీరారెడ్డి మాట్లాడుతూ బిసి గుర్రెడ్డి అన్నతో తనకు మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. తల్లిదండ్రుల పేరుమీద బిసి రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, పేదల కోసం మంచి కార్యక్రమాలు చేయాలని నిత్యం ఆలోచిస్తూ ఉంటారన్నారు.

హమాలీలకు దుస్తులను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి

పది ఫలితాల్లో గుడ్ షఫర్డ్ విద్యార్థిని జిల్లా టాపర్

- 595 మార్కులు సాధించిన జి.జాజి వలివా రత్న

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గుడ్ షఫర్డ్ హైస్కూల్ విద్యార్థి జి.జాజి వలీవ రత్న 595 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. జెస్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గుడ్ షఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, మొత్తం 426 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 425 మంది పాసై 99.76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. నలుగురు విద్యార్థులు 594 మార్కులు, మరో నలుగురు విద్యార్థులు 593 మార్కులు, 540 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 280 మంది ఉన్నట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అందుకు కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను ఆమె అభినందించారు.

జి.జాజి వలివా రత్న (595)

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలతో పోటీ పడలేక అతి తక్కువ వేతనాలతో పారిశుధ్య కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ జీవో 560 ప్రకారం కనీస వేతనం రూ. 16 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం రూ. 16 వేలు వేతనం అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిబ్బందిని పెంచి పని భారాన్ని తగ్గించాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవోలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వని కాంట్రాక్టుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వమే యూనిఫామ్, వేతనాలతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం ఏ కోడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, సర్పంచ్ మన్నే జ్ఞాన భరణం, వైకాపా నాయకులు కుమార్ బాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి, బైపాస్ శ్రీనివాసులురెడ్డి, సి నాగరాజు, తదితరులు ఎమ్మెల్యేకు క్రేన్ సహాయంతో గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీశైలం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ బారేడి శ్రీనివాస్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకట్రాంరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకు లు, ప్రజలు పాల్గొన్నారు.

గజమాలతో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

ద్విచక్ర వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. నందికొట్కూరు మండలం మల్లెం గ్రామానికి చెందిన శివప్రసాద్ శనివారం నాడు ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి దర్శనార్థం దేవస్థానానికి వచ్చాడు. పనిమీద మళ్లీ రంగాపురానికి వచ్చాడు. పని ముగించుకొని తిరిగి దేవస్థానంకు వెళుతుండగా మార్గమధ్యలో బైక్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. తీవ్ర గాయాలైన శివప్రసాద్ (35) ను చికిత్స నిమిత్తం కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు సంవత్సరం వయసు కలిగిన కూతురు ఉంది.

కట్టుకున్న భర్తే కాలయముడై..

ప్రజాశక్తి - పగిడ్యాల

కట్టుకున్న భర్తనే భార్యను కత్తితో దాడి హతమార్చిన ఘటన మండలంలోని గణపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలకు ప్రకారం ఇలా ఉన్నాయి. గణపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (35)కి ముచ్చుమర్రి గ్రామానికి చెందిన హుస్సే నాలానితో వివాహమైంది. శుక్రవారం ముచ్చుమర్రి గ్రామంలో జంబు లమ్మ విగ్రహ ప్రతిష్ట జరుగింది. లక్ష్మీదేవి హుస్సేనాలాం ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో లక్ష్మీదేవి గణపురం గ్రామానికి వెళ్ళింది. శనివారం హుస్సేనాలం గణపురం గ్రామానికి వెళ్లి ఊరికి వెళ్దాం రా అని భార్యని పిలిచాడు. మా తమ్ముడు బయటికి వెళ్ళాడు వచ్చిన తర్వాత వెళ్దామని లక్ష్మీదేవి భర్తతో చెప్పింది. ఆ తర్వాత ఇద్దరు కలిసి ఇంట్లోకి పోయారు. గొడవ పడుతూ హుస్సేనాలం కత్తితో దాడి చేయడంతో లక్ష్మీదేవిని అక్కడికక్కడే మృతి చెందింది. హుస్సేనాలం పరారయ్యాడు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాస్, ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

రక్తపు మడుగుల్లో పడి ఉన్న లక్ష్మీదేవి మృతదేహం

ఉపాధి వద్ద సౌకర్యాలు కల్పించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఉపాధి కూలీలకు పనిముట్లు ఇచ్చి,పనుల దగ్గర కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అర్.ఈశ్వరయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శనివారం స్థానిక మండలంలోని బలపాలపల్లె గ్రామ పరిధిలోని గొరుమాన్ తిప్పలో శిలువ కొండ దగ్గర ట్రాగర్ ట్రెన్స్ కాలువ పనులు చేస్తున్న బలపాలపల్లె గ్రామ ఉపాధి హామీ కూలీల దగ్గరకు అర్.ఈశ్వరయ్య వెళ్లి ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీల స్థితిగతులు తెలుసుకున్నారు. అనంతరం ఆర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ కూలీలకు పనిముట్లు ఇవ్వకపో వడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం పనిముట్లు ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా పొందుపరచి ఉన్నా అమలు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. నీడకు టెంట్లు, ప్రథమ చికిత్స చేసుకోవడానికి మెడికల్ బాక్స్ కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. వెంటనే వాటిని కూలీలకు ఇచ్చి, కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బలపాలపల్లె గ్రామంలోని దూదేకుల దస్తగిరి, ఎల్.బండ లక్ష్మన్న,జవాజి వెంకటలక్ష్మి,వాడాల సులోచన,దూదేకుల మిన్నమ్మ,మంత్రి లక్ష్మీదేవి,లతో పాటు ఉపాధి హామీ మేటీ లు, కూలీలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని వ్యకాసం మండల కార్యదర్శి డేవిడ్ అన్నారు. శనివారం జిసి పాలెం, సింగవరం గ్రామాల్లో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రను వివరించారు. నాయకులు చంద్రబాబు, ఉపాధి హామీ కూలీల,ు మేటిలు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న నాయకులు ఆర్. ఈశ్వరయ్య

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. సమావేశంలో లేవనెత్తిన సమస్యలకు అధికారులు పరిష్కారం ఎప్పుడు చేస్తారని క్షేత్రస్థాయిలో సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలని జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సమావేశాల్లో లేవనెత్తిన సమస్యలకు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. గత సమావేశంలో చెప్పిన సమస్యలు నేటికీ మోక్షం కాకపోవడంపై సంబంధిత అధికారులపై మండిపడ్డారు. లింగాపురం గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో నేటి సమస్య ఎక్కువగా ఉందని కొత్త బోర్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ మారెన్న వివరించారు. ప్రతి సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొని తమ శాఖ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు కానీ ప్రజలకు పథకాలు అందించడం సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు చర్చించుకు ంటున్నారు. ఈ కార్యక్రమ ంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఏపీఎం పుల్లయ్య, వైద్య అధికారి వినోద్ కుమార్, వైస్ ఎంపీపీ రంగా, నాగంపల్లి సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపిడీఓ

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపిడీఓ భాగలక్ష్మి సూచించారు. శనివారం మండలంలోని చింతలచెరువు, పెద్దవంగలి,చిన్నవంగలి సచివాలయాలను ఎంపిడిఒ అకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.ప్రతి రోజు స్పందన కార్యక్రమానికి వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.అనంతరం చాగలమర్రి పట్టణంలోని నారాయణపల్లె రస్తాలో గల జగనన్న లే అవుట్లను పరిశీలించి నిర్మాణాలను వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలో వున్నా ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ షమీల శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో 6 నుంచి ఇంటర్ వరకు చదవడానికి మండలంలోని 5వ తరగతి చదివే విద్యార్థులకు సువర్ణ అవకాశం అన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె అన్నారు. వివరాలకు ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్ 9014373634 కు సంప్రదించొచ్చని ఆమె అన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

జగనన్న కాలిలోని ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, ఎంపీడీవో వెంకటరమణ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా పగిడ్యాల సచివాలయం 2లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు ఇండ్లు నిర్మాణం చేపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసమే పాటుపడుతున్నారని అన్నారు. ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని నిర్మాణం పూర్తయిన వారికి ఎప్పటికప్పుడు బిల్లులు తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇండ్లు నిర్మాణం చేపడుతున్న జగనన్న కాలనిలను వారు సందర్శించారు. కాలనీలలో నీటి సమస్య ఉందని నీటి సమస్యను పరిష్కరించాలని ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లేఅవుట్ సమీపాన ఉన్న నూతన బోరులో విద్యుత్ మోటార్ ను అమర్చి నీటిని సరఫరా చేయాలని కార్యదర్శికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, ఇఒఆర్‌డి పుల్లయ్య, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంట్రీలు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణం పరిశీలిస్తున్న అధికారులు

ధనుంజయ జీవితం ఆదర్శం కావాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు డివిజన్లో ఉద్యమాలు ఆదర్శం కావాలని డాక్టర్ ఏ.ధనుంజయ కీలక భూమిక పోషించారని సిపిఎం సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు డాక్టర్ ధనుంజయ 17వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజలకు రెండు రూపాయలకే వైద్య సేవలు అందిస్తూ మరోవైపు సిపిఎం ఉద్యమ నిర్మాణంలో ధనుంజయ కీలక భూమిక పోషించారన్నారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో ఉంటూ కాలేజీ అక్రమ డొనేషన్లను అరికట్టడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మండలంలో ఇళ్ల స్థలాల్లో పట్టాలు సాధించడంలో పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రామ సుబ్బయ్య, కుర్ షీద్, వాకిటి పేట కౌన్ రైతు సంఘం అధ్యక్షులు హర్షఫ్ అలీ, కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి నరసింహా నాయక్, నాయకులు పి సుధాకర్,మా బాష, ఎన్ స్వాములు, ఏ సురేంద్ర,డి రామ్ నాయక్, బాలాజీ,రమణ, శివుడు, కిరణ్,విజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి : సిఐటీయు

ప్రజాశక్తి - ఆత్మకూరు

నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం, సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 560 ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.16 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10000 మాత్రమే ఇస్తున్నారని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్య కార్మికుల సిబ్బందిని పెంచి పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు. ప్రభుత్వం ఫేస్ యాప్ రద్దు చేయాలని వారు కోరారు. ప్రభుత్వ జీవోలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వని కాంట్రాక్టు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్మికులకు ప్రభుత్వమే యూనిఫామ్ వేతనాలతో కూడిన సెలవులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాజకీయాలకతీతంగా నష్టపరిహారం చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - సంజామల

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంట రైతులకు రాజకీయాలకు అతీతంగా నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కమలపురి గ్రామంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. వ్యవసాయ అధికారులు కొంతమందికి మాత్రమే నష్టపరిహారం రాసినట్టు తెలిసిందని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కమలపురి గ్రామ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, రైతులు

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బిసి

'పది'లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బనగానపల్లె

పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రామలక్ష్మి శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్మీ నిహారిక 566, మీరాబాయి 542, యశోద 515, రేణుకా దేవి 503, సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ అబ్బాస్ 500 మార్కులను సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం అభినందించారు. **మండలంలో 59 శాతం ఉత్తీర్ణత :** బనగానపల్లె మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలోల 59 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ స్వరూప తెలిపారు. మండలంలో తెలుగు మీడియంలో 355 మంది విద్యార్థులకు గాను 135 మంది, ఇంగ్లీష్ మీడియంలో 793 మంది విద్యార్థులకు గాను 546 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ ముసిరా 566, మోడల్ స్కూల్ విద్యార్థిని ఎన్.నిహారిక 566 మార్కులు సాధించి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. **మహానంది :** మహానంది మండలంలోని పదవ తరగతి పరీక్షలు 445 మంది విద్యార్థులు రాయగా 201 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ రామసుబ్బయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం మోడల్ స్కూల్ విద్యార్థి టేకూరి రాము 558, ఎల్.శిరీష 554, గోపవరం ఆనంద జ్యోతి 515, గాజులపల్లె సిరివెన్నెల 559, క్రీస్తు జ్యోతి పాఠశాల జబి 539, షేక్ సుభాన్ 518, శాంతినికేతన్‌లో పఠాన్ దిల్షాద్ బేగం 579 మార్కులు సాధించారని తెలిపారు. మండలంలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 45.2 వచ్చిందన్నారు. **కొలిమిగుండ్ల :** పదో తరగతి ఫలితాల్లో కొలిమిగుండ్ల మండలంలో 37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ జిలానీ భాష తెలిపారు. మొత్తం 503 మందికి గాను 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ప్రథమ స్థానంలో తుమ్మలపెంట హారిక రెడ్డి 582, రెండవ స్థానం ఎం.సుష్మిత 557, మూడో స్థానం ఓ.హేమ మహేంద్ర 541, నాలుగో స్థానం ముద్దే మనోజ్ఞ బాయ్ 523 మార్కులతో నిలిచారని తెలిపారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 27 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 23 మంది పాస్ అయ్యారని లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో సత్తా చాటారని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థి కె.వెంకట తులసి 538 మార్కులతో మొదటి స్థానం, 511 మార్కులతో బి. వెంకట మధుసుద రాణి ద్వితీయ స్థానం, 503 మార్కులతో పి.పావని తృతీయ స్థానం కైవసం చేసుకున్నారని చెప్పారు. మొత్తం 81 మంది పరీక్షలు రాయగా 46 మంది పాస్ అయ్యారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన వారిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. **ఎస్ఎస్‌సి ఫలితాల్లో బాలికలదే పైచేయి :** రుద్రవరం మండలంలోని అన్ని పాఠశాలలో ఎస్-ఎస్‌సి ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించారు. మండలంలోని ఎల్లా వత్తుల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థిని కమతంకార్తిక 560 మార్కులను సాధించి మండల టాపర్ నిలిచింది. రెండవ స్థానంలో కస్తూరిబా గురుకుల పాఠశాలకు చెందిన హేమలత (547) మోడల్ పాఠశాల వెంకట తులసి 538 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచారు. మండలంలో 44 శాతం ఉత్తీర్ణత సాధించారు. **ఆళ్లగడ్డ :** పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన అల్లాడి నందిని 565 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా ఎంఈఓ శోభా వివేకవతి మాట్లాడుతూ అల్లాడి నందిని 565 మార్కులు సాధించి ఆళ్లగడ్డ మండల టాపర్ గా నిలిచిందన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో విశ్వశాంతి హై స్కూల్ కు చెందిన ఊర్మిక 589 సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఊర్మిక, నందినిలను అభినందించారు. **సిరివెళ్ల ఆదర్శ పాఠశాల టాపర్‌గా హారిక :** సిరివెళ్లలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మండ్ల హారిక 524 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రాత్ బేగం తెలిపారు. 86 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. **గౌతమ్ హై స్కూల్ ప్రభంజనం: ఆత్మకూరు:** పదోతరగతి ఫలితాలలో ఆత్మకూరు పట్టణంలోని గౌతమ్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించిన ఏకైక విద్యా సంస్థగా గౌతమ్ హైస్కూల్ నిలిచింది. టౌన్ ఫస్ట్‌లో నిలిచి రికార్డు సాధించారు. ఆత్మకూరు పట్టణంలో సాయిబాబా నగర్‌లోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థినినెల్లి శ్రీ వర్షిని 585, అమృత వర్షిని 581 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి వసుంధర, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. **నారాయణ విద్యా విహార హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం..** ఆత్మకూరు పట్టణంలోని నారాయణ విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అధిక మార్కులు సాధించి విజయకేత ఎగుర వేశారు. డి. వలి 579 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. భువనేశ్వరి 572 , హర్షవర్ధన్ 557, కళ్యాణ జ్యోతి 551, షబానా 545, నాన్సీ 545, అర్షియా 534, ఉమా శ్రీ 534, షేక్షావలి 533 మార్కులు సాధించారు. ఇంకా అనేకమంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఈమేరకు విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ అభినందనలు తెలియజేశారు. సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకూ అభినందనలు తెలియజేశారు. **పగిడ్యాల మండల టాపర్‌గా గురుకుల విద్యార్థిని**

పగిడ్యాల: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కూన లక్ష్మీదేవి 537 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పగిడాల ఆదర్శ పాఠశాల చెందిన గీత అనే విద్యార్థికి 532, నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని కళ్యాణి 511 మార్కులు సాధించి రెండు, మూడో స్థానంలో నిలిచారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గిందని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు.

పాములపాడు: మండలంలో పదవ తరగతి విద్యార్థులు 55 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 205 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 113 మంది ఉత్తీర్ణులయ్యారు. వేంపేట జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థిని మౌల్య శ్రీ బాయి 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి 579 మార్కులు సాధించి మండల ద్వితీయ టాపర్‌గా నిలిచారు. విద్యార్థులను ఎంఈఓ బాలాజీ నాయక్ అభినందించారు.

మండల టాపర్‌గా లిటిల్ పాఠశాల విద్యార్థిని

వెలుగోడు : మండలంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థిని స్నేహలత రెడ్డి 581 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ తెలిపారు. డీపౌల్ పాఠశాల విద్యార్థి అలివిర 577 మార్కులు సాధించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 96 మందికి 75 పాస్ అయ్యారు. జిబిఎం పాఠశాలలో 15 మందికి 12 మంది, జడ్పి ఉన్నత పాఠశాలలో 214 మందికి 93, రేగడగూడూరు ప్రభుత్వ పాఠశాలలో 50 మందికి 13 మంది, వేల్పనూరు ప్రభుత్వ పాఠశాలలో 80 మందికి గాను 31 మంది, ఉత్తీర్ణత సాధించారు. **మండల టాపర్‌గా రాఘవేంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థి.. చాగలమర్రి :** పట్టణంలోని రాఘవేంద్ర ఉన్నత పాఠశాలకు చెందిన ప్రదీక్ష 572 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని హిబాముష్రా 559 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా నిలిచిన ప్రదీక్షను పాఠశాల కరస్పాండెంట్ రామసుదర్శన్ రెడ్డి,ఉపాధ్యాయులు,తదితరులు అభినందించారు. **మండల టాపర్ గా వివేకానంద దీప్తి : కొత్తపల్లి:** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివేకానంద దీప్తిలు నిలిచిన్నట్లు ఎంఇఒ శ్రీరాములు తెలిపారు. కొత్తపల్లిలోని జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి వివేకానంద 576 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, అదే పాఠశాలలో చదువుతున్న దీప్తి 511 మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పలువురు అభినందించారు. **మండల టాపర్‌గా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి : బేతంచెర్ల:** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థి వేద శృతి 574 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. విద్యార్థిని ప్రిన్సిపల్ కవిత, ఏవో సుబ్బయ్య, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది మధు, శేఖర్, భరత్, అకాడమిక్ టీం ధనుంజయ్, మధు శేఖర్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని పాతపేట జడ్పి ఉన్నత పాఠశాల 40 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ తెలిపారు. 226మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన్నట్లు తెలిపారు. 547 మార్కులతో కౌశిక్, దాదాసయ్యద్ 526 మార్కులతో మొదటి, రెండవ స్థానంలో నిలిచిన్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు తో పాటు సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, శివప్రసాద్,వెంకటేశ్వర్ గౌడ్,లక్ష్మీకాంత రెడ్డి, సంజీవరెడ్డి,లక్ష్మయ్య,సుబ్బరాయుడు, శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు. **నందికొట్కూరు:** టెన్త్ ఫలితాల్లో స్కాలర్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని పాఠశాల వ్యవస్థాపకులు కాళ్ళూరి శివప్రసాద్ తెలిపారు. మహబూబ్ బాషా 575, సైఫులా అనే విద్యార్థి 572, హబీబ్ 528 మార్కులు సాధించారన్నారు. **మండల టాపర్‌గా శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థి.. గడివేములు:** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లె వెంకటాద్రి 588 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచాడు. కేజీబీవీ పాఠశాలలో 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 23 మంది, జడ్పీహెచ్‌ఎస్ గడిగరేవుల పాఠశాలలో 62 మంది పరీక్ష రాయగా 31 మంది, జడ్పి ఉన్నత పాఠశాల గని విద్యార్థులు 72 మంది పరీక్ష రాయగా 33 మంది, ఏపీ మోడల్ స్కూల్‌లో 89 మందికి గానూ 48, కరిమిద్దల జడ్పి ఉన్నత పాఠశాలలో 41 మందికి గానూ 9 మంది, గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మందికిగానూ40 మంది, శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో 70 మందికి గానూ 65 మంది, సెయింట్ పాల్ పాఠశాలలో 13 మంది రాయగా 13 మంది, దుర్వేసి పాఠశాలలో 25 మంది విద్యార్థులకు గాను 15 మంది

కొలిమిగుండ్ల : మోడల్ స్కూల్

కొలిమిగుండ్ల : ముద్దే మనోజ్ఞ బాయ్


రుద్రవరం : కమ్మతం, కార్తిక, ఎల్లవత్తల, ఎస్. హేమలత, వెంకట తులసి

పాములపాడు మండలం విద్యార్థులు

M.VENKATADRI
MARKS:588/600
SRI RAJA RAJESWARI HIGH SCHOOL
GADIVEMULA

డోన్: కౌశిక్,దాదాసయ్యద్ ల ను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం

బనగానపల్లె : షేక్ ముషీరా